
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 28 | శనివారం 31 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# దత్త యోగాతో సంపూర్ణ దైవ అనుగ్రహం




- తల్లికి మించిన దైవం లేదు
- జయలక్ష్మి పురం బొమ్మ పర్తిలో ముగిసిన దత్త క్రియ యోగ తరగతులు
- దత్త క్రియ యోగసర్టిఫికెట్లు ప్రదానం
- రేపు బొమ్మపర్తి లో జయలక్ష్మి మాత ఆరాధనోత్సవం
- దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ


**అంకుశం ప్రతినిధి అనంతపురం జనవరి 31**

ఆధునిక ప్రపంచంలో ప్రజలందరూ క్షేమంగాఆరోగ్యంగా ఉండాలంటే దత్త క్రియ యోగ తో సంపూర్ణ దైవ అనుగ్రహం లభిస్తుందని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రతి మనిషి ప్రతిరోజు ప్రతినిత్యం యోగా సాధన ద్వారా మంచి జరుగుతుందని ఆ విధంగా జరగాలన్న లక్ష్యంతోనే దత్త పీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులను నిర్వహించడం జరిగిందని దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు తల్లికి మించిన దైవం లేదని తాను జయలక్ష్మి మాత ఆశీర్వాదం వల్లనే ఆమె అద్భుతమైన శివ భక్తురాలు - మిగతా2లో











# సైకిల్‌కు ఓటేశారు... అభివృద్ధికి మార్గదర్శకులయ్యారు

- జగన్ హయాంలో ల్యాండ్ టైట్లింగ్ లాంటి నల్లచట్టం తెచ్చారు
- 24 గంటల్లో 5555 ఇసైకిళ్ల పంపిణీతో కుప్పంకు గిన్నీస్ రికార్డు
- కుప్పంలో పేదల సేవలో కార్యక్రమం ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, జనవరి 31):**

ఎన్నికల్లో సైకిల్ కు ఓటేసి ప్రజలు అభివద్ధికి మార్గదర్శకులు అయ్యారని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గం గుడిపల్లె మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి - మిగతా2లో





# కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యం.. బిడ్డను కోల్పోయాను

- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోండి
- విశాఖ విమానాశ్రయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మహిళ వినతి
- బాధిత మహిళను అమరావతికి తీసుకరావాలని అధికారులకు ఆదేశం



**(అంకుశం, విశాఖపట్నం, జనవరి 31):**

విశాఖపట్నం కేజీహెచ్ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా గర్భంలోనే తన శిశువు మతి చెందిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తక్షణం స్పందించారు. బాధిత మహిళను కుటుంబంతో సహా సోమవారం రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయానికి వెంటబెట్టుకుని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళతోపాటు ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి గర్భస్థ శిశువు మతికి సంబంధించి వివరాలు తెలుసుకుంటారు. శుక్రవారం రాత్రి విశాఖ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉండగా విమానాశ్రయంలో పట్నాల ఉమాదేవి అనే మహిళ పవన్ కళ్యాణ్ కలిశారు. గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కాన్పు నిమిత్తం కేజీహెచ్ లో చేరగా.. వైద్యులు, సిబ్బంది తన పట్ల, తన కుటుంబ సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా, ఎంతో అమానవీయంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. కాన్పుకి ఇచ్చిన గడువు పూర్తయ్యిందని తెలిపినప్పటికీ సాధారణ కాన్పు పేరిట నరకం చూపించారని, తన పరిస్థితి అందోళనకంగా ఉందని కుటుంబ సభ్యులు పదేపదే చెప్పినా వినిపించుకోలేదని తెలిపారు. పైగా తన కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషించారని, కాన్పు సమయంలో తన గుండెల పైకి ఎక్క కూర్చుని సాధారణ కాన్పు పేరిట అమానవీయంగా ప్రవర్తించారని వాపోయారు. చివరి నిమిషం వరకు సిజేరియన్ నిర్ణయం తీసుకోకపోవడం కారణంగా మత శిశువుకి జన్మనివ్వాల్సి వచ్చిందని ఆమె చెప్పారు. కేజీహెచ్ సిబ్బంది తీరుతో శారీరక హింసతోపాటు జీవితకాలం మనో వేదన మిగిల్చిందంటూ తన గోడు వెళ్లబోసుకున్నారు. తన లాంటి దుస్థితి మరో మహిళకు రాకుండా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆ మహిళ వేదన విని చలించిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వం తరఫున తగిన భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

# పురపోరులో రియల్ గురి

- ఛైర్మన్ పదవులపై కన్ను!
- పురపాలిక ఎన్నికల్లో స్థిరాస్తి వ్యాపారుల పెరుగుతున్న ప్రభావం
- రాజకీయ రంగప్రవేశానికి భూమిక
- ఛైర్మన్ పదవులపై కన్ను
- హైదరాబాద్‌తో బలమైన అనుసంధానం
- రాజకీయాలపై వ్యాపార ముద్ర




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

పురపాలిక ఎన్నికలు సమీపించిన వేళ వికారాబాద్ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకే కాకుండా స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారుల పాత్ర మరింత కీలకంగా మారిందని తెలుస్తోంది. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ పురపాలికల్లో మొత్తం వందకు పైగా వార్డులు ఉండగా, వాటిలో 30 నుంచి 40 వార్డుల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. నేరుగా బరిలోకి దిగడం, లేదా అనుచరులను రంగంలోకి దించడం ద్వారా ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని - మిగతా3లో



# ముగిసిన మేడారం జాతర

- జనాన్ని వీడి వనంలోకి వన దేవతల ప్రవేశం
- డప్పు, డోలు వాయిద్యాలతో వనదేవతల వనప్రవేశం
- గద్దెల వద్ద పూజల అనంతరం వనదేవతల వనప్రవేశం
- ఈనెల 28న వనం వీడి జనంలోకి వచ్చిన వనదేవతలు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

మేడారం మహాజాతర నాలుగో రోజు ముగిసింది. శనివారం గద్దెల వద్ద పూజల అనంతరం రాత్రి వనదేతవలు వన ప్రవేశం చేశారు. డప్పు, డోలు వాయిద్యాలతో పూజారులు వనదేవతలను గద్దెల నుంచి కన్నెపల్లి, చిలకల గూడ ప్రాంతాలకు తీసుకెళ్లారు. చిలుకలగుట్టకు సమ్మక్కను, కన్నెపల్లికి సారలమ్మను, పూనుగుండ్లకు (మహబూబాబాద్) పగిడిద్దరాజు తరలించారు. గద్దెల పరిసరాల్లో విద్యుత్ దీపాలు నిలిపివేసి పూజారులు వన ప్రవేశం చేయించారు. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. జంపన్నవాగులో - మిగతా3లో

# నగరంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**– మార్చి చివరి నాటికి డంపింగ్ యార్డులో చెత్త ఉండదు**

అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో వివిధ ప్రాంతాల్లో పింఛన్లను అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ తిరుమలలో లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడారని సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చిన తర్వాత కూడా.. వైసిపి నాయకులు నాటకాలు ఆడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని పలు కాలనీలో ఆయన ఇవాళ పింఛన్లు పంపిణీ చేపట్టారు. నగరంలో 49, 29 డివిజన్లలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో పింఛన్లు పంపిణీ జరుగుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు రికార్డు స్థాయిలో పెంచామన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు దీనిపై సంతోషంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం లో పింఛన్లు ఎప్పుడు వస్తాయో కూడా తెలిసే పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు ఒకటవ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. ఉదయం 8 గంటలకే ఇంటి తలుపు తట్టి పింఛన్లు అందిస్తున్నామన్నారు.



నగరంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. సిసి రోడ్లు, డ్రైన్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నట్లు చెప్పారు. డంపింగ్ సమస్యకు కూడా మార్చి చివరినాటికి పూర్తిస్థాయిలో పరిష్కారం చూపించబోతున్నట్లు చెప్పారు. అక్కడ చెత్త లేకుండా చేసి ఒక అందమైన పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు తిరుమల లడ్డు విషయంలో వైసిపి నాయకుల వ్యవహార తీరు మీద ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలే లేని చోట లక్షల లీటర్ల నెయ్యి సరఫరా చేసి కోట్లాది మంది అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూని కల్తీ అయ్యేలా చేశారన్నారు. దీనిపై సీట్ విచారణ చేసి స్పష్టమైన నివేదిక ఇచ్చినప్పటికీ కూడా వైసిపి నాయకులు అసలు కల్తీ లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై తాము ఆలయాల శుద్ధి చేపడితే వారు ఇవాళ ఆలయంలో పూజలు చేపడుతున్నారన్నారు. ఇవన్నీ ప్రజల్ని భయాందోళనకు గురి చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా 250 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని.. ఇందులో దోషులు తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో అన్నిచోట్ల తప్పిదాలు చేసుకుంటూ వెళ్లారని.. కనీసం పరిశుభ్రత చర్యలు కూడా సరిగా చేపట్టలేదన్నారు. ఇప్పుడు తిరుమలలో పరిస్థితిలో పూర్తిగా మారిపోయాయన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా దర్శన భాగ్యంతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఎప్పటికప్పుడు భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా అక్కడ ఏర్పాట్లు చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# తిరుమల లడ్డు పైవిష ప్రచారం ఆపండి!

**– వైసిపి శ్రేణుల నిరసన**

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 31:** తిరుపతి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న కూటమినేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని ధర్మవరం నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..విష ప్రచారం ఇకనైనా ఆపాలని వైయస్ఆర్ సీపీ శ్రేణుల డిమాండ్ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు కోట్లాది మంది ఆరాధ్యంగా బావించే వెంకటేశ్వరస్వామి ప్రసాదం గురించి నోటికొచ్చినట్లు విమర్శలు చేశారు. కనీస అవగాహన లేకుండా వైయస్ఆర్ సీపీ పై అబద్ధాలు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో జంతువుల కొవ్వు కలిసిందనీ మాట్లాడారు. రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుని చంద్రబాబు దిగజారిపోయారు.

చీఐఐదీ/చీఐ=× ఇచ్చిన రిపోర్ట్ దృష్టిలో ఉంచుకొని కూటమి నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. పవన్ కళ్యాణ్ దుర్గ గుడికి వచ్చి మెట్లు కడగాలి. హిందుత్వం పై నమ్మకం ఉంటే చేసిన తప్పు సరిదిద్దుకోవాలి. రాజకీయ లబ్ధి కోసం జగన్ పై వైయస్ఆర్ సీపీ పై బురద జల్లాలనుకున్నారు. పైన వెంకటేశ్వర స్వామి అన్ని చూస్తున్నాడు ఎవరిని వదలడు. ఇప్పుడు మొహం చూపించుకోలేక కూటమి నేతలు దాక్కొని తిరుగుతున్నారు. ఎల్లో మీడియా తో మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేయించాలని చూస్తున్నారు. ప్రజల దగ్గరకు వచ్చి లెంపలు వేసుకొని, గుంజీలు తీసి క్షమాపణలు కోరాలి. భక్తులు స్వయంగా వచ్చి కూటమి నేతలు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ ఇలాంటి ప్రచారాలు చేయకూడదని డిమాండ్ చేస్తున్నారు. జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగింది. చంద్రబాబు గతంలో అభివృద్ధి పేరుతో అనేక గుడులు కూల్చేశారు. హిందువులు అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు గౌరవం లేదు. జంతువుల కొవ్వు కలిసింది అని సంవత్సరం పాటు అబద్ధపు ఆరోపణలు చేశారు. ఇది నిజం కాదన్నారు.





## ఇంటర్మీడియట్ జిల్లా విద్యా శాఖాదికారికి సన్మానం!

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 31:** శ్రీ సత్య సాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చెన్నకేశవ ప్రసాదును ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా పురస్కరించుకొని ధర్మవరం లో ఒప్పంద అధ్యాపకులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ ద్వారా అవార్డు తీసుకున్న సందర్భంగా సత్కరించినట్లు వారు తెలిపారు. అనంతరం ఒప్పంద అధ్యాపకులు మాట్లాడుతూ 2024, 2025 సంవత్సరములో రెండు నెలలు పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని తాము కోరడం జరిగిందన్నారు. తప్పక మీ సమస్యను పరిష్కరిస్తానని డిఐఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రామరాజు ప్రశాంతి ఒప్పంద అధ్యాపకుల సంఘం జేఏసీ నాయకులు పెద్దన్న, మల్లికార్జున, రాజేశ్వరరెడ్డి, ప్రభాకర్ ,రాజ్కుమార్ నాయక్ ,జనార్ధన్, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రవల్లి వర్సెస్ జూబ్లీహిల్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత వేగంగా, నాటకీయంగా సాగాయి. గురువారం ఉదయం సిట్ అధికారులు నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేయడంతో మొదలైన ఈ ప్రక్రియ, సాయంత్రానికి కేసీఆర్ ఇచ్చిన ఘాటైన సమాధానంతో కొత్త మలుపు తీసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు కోరగా, కేసీఆర్ మాత్రం తన లిఖితపూర్వక సమాధానంలో చట్టపరమైన అంశాలను ప్రస్తావిస్తూనో చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి దశలో ఉండటంతో తానే అభ్యర్థులకు బి–ఫారాలు కేటాయించాల్సి ఉందని, అందుకే హాజరుకాలేనని స్పష్టం చేశారు.కేసీఆర్ తన సమాధానంలో కేవలం ఎన్నికల బిజీనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను గుర్తు చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలవకూడదని, వారి నివాసంలోనే విచారించాలని ఉన్న నిబంధనను ఆయన తన రక్షణ కవచంగా మార్చుకున్నారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే నివసిస్తున్నానని, అక్కడికే వచ్చి విచారించుకోవచ్చని ఆయన ఆఫర్ ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయనను జూబ్లీహిల్స్ ఏసీబీ కార్యాలయానికి రప్పించాలనే ప్రాథమిక ఆలోచనను తాత్కాలికంగా పక్కన పెట్టాల్సి వచ్చింది.కేసీఆర్ ఇచ్చిన సమాధానం కేవలం సమాచారం మాత్రమే కాదు, అందులో లోతైన న్యాయపరమైన అంశాలు ఉన్నాయి. ఆయన నివాస స్థలం ఎక్కడ? విచారణ ఎక్కడ జరపాలి? అనే విషయాలపై స్పష్టత కోసం సిట్ అధికారులు ఇప్పుడు న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. శుక్రవారం విచారణ ఉండదని స్పష్టమైపోయింది. సిట్ ఈ మేరకు కేసీఆర్‌కు సమాచారం ఇచ్చింది. అయితే, తదుపరి నోటీసులు ఎప్పుడు ఇస్తారు? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకునే లోపే విచారణ ముగించాలని ప్రభుత్వం భావిస్తుందా, లేక ఎన్నికల తర్వాతే దీనిపై దృష్టి పెడుతుందా అనేది వేచి చూడాలి.బీఆర్ఎస్ ఈ నోటీసులను రాజకీయ కక్షసాధింపుగా మలిచి సానుభూతి పొందాలని చూస్తుంటే, కాంగ్రెస్ మాత్రం అక్రమాలను బయటపెడుతున్నామనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారాన్ని కేసీఆర్ ఎంచుకోవడం వెనుక, క్యాడర్‌లో నైతిక బలాన్ని పెంచే ఉద్దేశం కూడా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి, విచారణ వాయిదా పడటం అనేది ప్రస్తుతానికి కేసీఆర్‌కు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, సిట్ మాత్రం ప తదుపరి నోటీసుల కోసం రంగం సిద్ధం చేస్తోంది. మరో వైపు కేసీఆర్ తన సమాధానంలో కేవలం రాజకీయ కారణాలనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను కూడా ప్రస్తావించారు.సీఆర్‌పీసీ సెక్షన్ 160ని ఉటంకిస్తూ, దర్యాప్తు అధికారులు సాక్షులను లేదా విచారించాల్సిన వ్యక్తులను ఎక్కడ విచారించాలనే విషయాన్ని గుర్తు చేశారు. 65 ఏళ్లు పైబడిన వాళ్లను దివ్యాంగులను, నివసించే ప్రాంతం కాకుండా ఇతర చోట్ల విచారణ నిమిత్తం పిలవకూడదని చట్టం చెబుతోందని ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 65 ఏళ్లు పైబడిన వ్యక్తిని దర్యాప్తు బృందం వారు నివసించే చోటే విచారించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నిబంధన మేరకు తనను విచారించాలనుకుంటే సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని తన నివాసానికి రావాలని పోలీసులకు సూచించారు. అధికారుల వీలును బట్టి మరో తేదీని ఖరారు చేయాలని, ముందస్తు నోటీసుతో తన నివాసానికి వచ్చి విచారణ జరపవచ్చని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశానని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్నానని కేసీఆర్ తన లేఖలో నొక్కి చెప్పారు. ఈ దేశపు బాధ్యతాయుతమైన పౌరుడిగా దర్యాప్తుకు తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు తాను సిద్ధమని, అయితే అది చట్టం కల్పించే వెసులుబాటు మేరకు తన ఇంట్లోనే జరగాలని ఆయన కోరారు. భవిష్యత్‌లో నోటీసులు ఏవైనా ఉంటే తన ఎర్రవల్లి నివాసానికే పంపాలని సూచించారు.

## అంబటి రాంబాబు నువ్వు మనిషి వేనా?

**అంబటి వ్యాఖ్యలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

**క్షమాపణ చెప్పకపోతే తెలుగు మహిళలు ఊరుకోరన్న సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 31:** ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో తెలుగు మహిళలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



## పేదల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం!

**– టీడీపీ యూనిట్ ఇంచార్జ్ మొగల్ రంతుల్లా**

**.పోరుమామిళ్ల, జనవరి 31(అంకుశం పత్రిక):** పట్టణంలోని 5వ వార్డులో శనివారం టిడిపి యూనిట్ ఇంచార్జ్ మొఘల్ రంతుల్లా సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా రంతుల్లా మాట్లాడుతూ.. పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. 1వ తేదీ ఆదివారం రావడం వల్ల 31వ తేదీనే ఇవ్వాలని ఆదేశాలు అందడంతో లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ధర్మవరం లో బీసీ హాస్టల్ తనిఖీ చేసిన తహసీల్దార్...

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 31:** జిల్లా కలెక్టర్ మరియూ ధర్మవరం ఆర్ డి ఓ ఆదేశాల మేరకు ఈరోజు గుట్ట కింద పల్లి బీసీ హాస్టల్ నందు తాసిల్దార్ ధర్మవరం పిఎల్ సురేష్ బాబు పిల్లలతో హాస్టల్ వసతి ఎలా ఉంది టాయిలెట్స్ వంటశాల త్రాగునీరు అన్ని పరిశీలించారు పిల్లలతో కలిసి భోజనం చేశారు. హాస్టల్ వార్డెన్ చిలకల విష్ణువర్ధన్ రెడ్డిని పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని పిల్లల బాగోగులను ఆరోగ్యపరంగా గాని విద్యాపరంగా గాని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించడం జరిగినది ఈరోజు పిల్లలతో కలిసి బీసీ హాస్టల్ నందు తాసిల్దార్ పిల్లలతో కలిసి ఈరోజు రాత్రి పడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో వి.ఆర్ ఓ. రవి శేఖర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## దత్త యోగాతో సంపూర్ణ దైవ అనుగ్రహం

**-మొదటిపేజీ తరువాయి**

కావడం వల్ల ఆ మహిమలతో తనకు ఈ శక్తి లభించిందని అమ్మవారిని స్వామీజీ గుర్తు చేసుకున్నారు తన శక్తి అంతా తన తల్లి జయలక్ష్మి మాతాదే అని అన్నారురాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామంలో దత్త పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న దత్త క్రియాయోగ తరగతులు ముగింపు సమావేశం శనివారం జరిగింది ఈ సమావేశంలో మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రపంచ శాంతి ఆరోగ్యం కొరకు గత 40 సంవత్సరాలకు పైగా దత్త పీఠం ఆధ్వర్యంలో దత్తక్రియ యోగా తరగతులను నిర్వహించడం జరుగుతున్నదని అందులో భాగంగా ఈ ఏడాది జయలక్ష్మి పురంలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి అనేకమంది దత్తక్రియ యోగా తరగతుల్లో పాల్గొన్నారు స్వామీజీ అన్నారు ఇందులో ట్రైనింగ్ తీసుకున్నవారు ఆయా జిల్లాలలో ఆయా ప్రాంతాలలో నిత్యం దత్తక్రియ యోగా తరగతులు నిర్వహిస్తూ ప్రజల్ని పెద్ద ఎత్తున ఆరోగ్యవంతులు చేయడానికి యోగా తరగతులు నిర్వహించాలన్నదే దత్త పీఠం లక్ష్యమని అందుకోసమే తరగతులు నిర్వహించామని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు దత్త పీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురం అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గత రెండు రోజులు క్రితం దాదాపుగా 40 ఎకరాల్లో పైగా ఆయుర్వేదిక్ మొక్కలను నాటడం జరిగిందని శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవులందరికీ మంచి చేయాలన్న లక్ష్యంతో ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకురావాలన్న లక్ష్యంతో దత్త పీఠం పనిచేస్తుందని అన్ని వర్గాల ప్రజలు క్షేమం కోసం రైతుల క్షేమం కోసం యాగాలు పూజలు నిత్యం నిర్వహిస్తానే ఉంటామని అమ్మ జయలక్ష్మి పురం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని శ్రీ స్వామీజీ అన్నారు దత్త క్రియా తరగతులు మూడు రోజులు ముగిసిన సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి దత్తపీఠం ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం స్వామీజీ దత్త క్రియాయోగ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు

**రేపు జయలక్ష్మి ఆరాధనోత్సవాలు బొమ్మ పర్తి లో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ**

ంతన మాతృమూర్తి అమ్మ జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు రేపు బొమ్మ పరిధిలో జయలక్ష్మి పురం లో నిర్వహించడం జరుగుతుందని పేద ప్రజలందరికీ అన్నదానము వస్త్రధానము అమ్మ జయలక్ష్మి మాత పేరు మీద ప్రతి ఏడాది నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా నిర్వహించడం జరుగుతుందని శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు తల్లికి మించిన దైవం లేదని అమ్మ దీవెనలతోనే అమ్మ శివ భక్తురాలని అమ్మ ఇచ్చిన శక్తితోనే నేను గణపతి సచ్చిదానంద స్వామీజీగా అవతరించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అని అమ్మను నిత్యం ఆరాధించడం ద్వారా ప్రతి ఒక్క మనిషిలో మానవత్వము సేవా గుణము అలవర్చుకోవాలని అదే దత్త పీఠం లక్ష్యమని ఆ విధంగా పనిచేయడం జరుగుతుందని శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు రేపు ఉదయం జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు సాయంత్రం రథయాత్ర జయలక్ష్మి మాత తిప్పోత్సవం కార్యక్రమం మొదటిసారిగా బొమ్మపర్తిపరిధిలో ప్రారంభిస్తున్నామని ఇది ప్రతి ఏడాది ఈ సంవత్సరం నుంచి జరుగుతుందని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో దత్త పీఠం మైసూర్ ప్రతినిధి శ్రీనాథ్ అనంతపురం దత్త మందిరం ట్రస్ట్ సభ్యులు కాశి నారాయణ శర్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు పెద్ద ఎత్తున దత్త భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సమావేశం అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ఆశీర్వదించారు రేపటితో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనంతపురం జిల్లా పర్యటన ముగుస్తుంది రేపు జయలక్ష్మి ఆరాధన అనంతరం స్వామీజీ బయలుదేరి వెళ్లిపోతారు

## సైకిల్‌కు ఓటేశారు... అభివృద్ధికి మార్గదర్శకులయ్యారు

**-మొదటిపేజీ తరువాయి**

పాల్గొన్నారు. బెగ్గిలపల్లెలో ముగ్గురు లబ్దిదారుల నివాసాలకు వెళ్లిన సీఎం మునెమ్మ అనే వద్ధురాలికి వద్ధాప్య పింఛను, చిన్న తాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకట రామప్ప అనే లబ్ధిదారుకు వద్ధాప్య పింఛను అందించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామానికి వెళ్లే మార్గంలో తనను చూసేందుకు తరలి వచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అప్యాయంగా పలకరించారు. గ్రామస్థుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అంతకుముందు బెగ్గిలపల్లె మండల పరిషత్ పాఠశాల విద్యార్ధులతో సీఎం ముచ్చటించారు. అనంతరం పేదల సేవలో ప్రజా వేదిక బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత సంక్షేమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్నామని సీఎం వివరించారు. ప్రతీ నెలా రూ. 2730 కోట్ల మేర పెన్షన్ల రూపంలో లబ్ధిదారులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పొరుగున తమిళనాడులో నెలకు రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు పెన్షన్లు నిమిత్తం ఖర్చు చేస్తున్నారని సీఎం అన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అందచేస్తున్నామనేది గుర్తించాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేశామన్నారు. దీపం2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని వివరించారు. అన్ని రంగాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం కల్పించింది టీడీపీనే అని అన్నారు. ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ కల్పిస్తే తాను 33 శాతం రిజర్వేషన్లను ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో అమలు చేసినట్టు వివరించారు. త్వరలో చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయన్నారు. సమీప భవిష్యత్తులో మహిళలు ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులుగా ఎదుగుతారని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని మరింత పెంచుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు. విధ్వంస పాలనతో రాష్ట్ర అభివద్ధిని వెనక్కు నెట్టారని.. వైసీపీ ఐదేళ్ల పాలన కారణంగానే కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు వచ్చాయని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకున్నారని, గెలాక్సీ గ్రానైట్ తో సరిహద్దు రాళ్లు తయారు చేయించి వాటిపై బొమ్మలు ముద్రించారని అన్నారు. దీనికోసం రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. దుర్మార్గం చేసింది చాలక తమ పాలనే బెటర్ అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో ఓ నల్ల చట్టం తెచ్చారని.. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారన్నారు. ప్రజల ఆస్తులు కాజేసే ఘోరమైన చట్టం చేసి తనదే గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని సీఎం అన్నారు. 22 ఏ పేరుతో భూ వివాదాలు సష్టించారని ఆ వివాదాలు పరిష్కరించేందుకు ఆయన పెట్టుకున్న గుమస్తాకే అప్పగించేలా చట్టం చేసుకున్నారని ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన నల్ల చట్టాన్ని రద్దు చేసి... ఆ పాలనలో జరిగిన సర్వే తప్పిదాలను సరిచేస్తున్నామని అన్నారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నామని అన్నారు. పేదలకు అండగా ఉండేలా వివిధ రకాల కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ సాధికారత లక్ష్యంగా మహిళలకు ఇసైకిళ్లను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. 24 గంటల వ్యవధిలో 5555 సైకిళ్లను లబ్దిదారులకు పంపిణీ చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డును కుప్పం నియోజకవర్గం నమోదు చేసింది. ఇసైకిళ్లను ఇంత పెద్ద సంఖ్యలో పంపిణీ చేయటంపై ఈ రికార్డు నమోదు అయినట్టు గిన్నిస్ వరల్డ్ బుక్ అజుడికేటర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సైకిళ్ల తయారీ సంస్థ ఇమోటరాడ్ ప్రతినిధులకు సర్టిఫికెట్ అందించారు. కుప్పాన్ని కాలుష్య రహితంగా చేసేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా 5555 ఇసైకిళ్లను పంపిణీ చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇ సైకిళ్లకు సూపర్ సైకిల్ అని పేరుపెట్టినట్టు సీఎం వివరించారు. 60 కిలోమీటర్ల వరకూ సైకిల్ పైనే ప్రయాణించి పనులు చేసుకోవచ్చని సీఎం తెలిపారు.

# శభాష్ అనంత ఎస్పీ జగదీష్

- అనంతలో బుల్లితెర నటులతో రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం
- హెల్మెట్, సీట్ బెల్టు ధరించండి
- రోడ్డు సేఫ్టీ నిబంధనల పాటింపుపై ప్రజలకు అవగాహన





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 31** :రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ జగదీష్ నాయకత్వంలో బుల్లితెర నటులతో రోడ్డు ప్రమాదాల నివారణకై అనంత నగరంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించిందిఅనంతపురం జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ అనేక కార్యక్రమాలు అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పర్యవేక్షణలో అద్భుతంగా నిర్వహించారు ఐదు రోజులపాటు ప్రజల్ని చైతన్యవంతులు చేస్తూ అనేక కార్యక్రమాలు పోలీస్ శాఖ నిర్వహించడంతో ప్రజల్లో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతుంది ఇంత పెద్ద ఎత్తున గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల్ని అవగాహన కలిగించడంలో అనంతపురం జిల్లా పోలీస్ శాఖ సక్సెస్ అయింది జిల్లా ప్రజలందరూ శభాష్ అనంత జిల్లా ఎస్పీ జగదీష్ అంటూ అభినందిస్తున్నారు

రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో కలిసి రోడ్డు భద్రతపై ఈరోజు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ లి సూచనలతో స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద బుల్లితెర నటులు లిసుస్మిత, ప్రభాకర్ , పవన్ సాయి, అనిల్ , శ్రీరాం , తదితరులు రోడ్డు భద్రత పాటింపు నిబంధనలు కల్గిన ఫ్లకార్డులనూ చేతుల్లో పట్టుకుని ప్రదర్శనగా నడుచుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బుల్లితెర నటులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని వారు హెచ్చరించారు. అలాగే... అతి వేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకన్ డ్రైవింగ్) వల్ల కేవలం వాహనదారులే కాకుండా అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పోతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలంతా డ్రంకన్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ గారు మాట్లాడుతూ... రోడ్డు భద్రత అనేది చట్టాల భయంతో పాటించాల్సిన అంశం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి నైతిక బాధ్యతని తెలిపారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. బుల్లితెర నటుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈకార్యక్రమంలో సి.ఐ లు వెంకటేష్ నాయక్ , వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , డిస్కవర్ అనంతపురం అనిల్ , పలువురు ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు, పవన్‌కు సద్బుద్ధి ప్రసాదించు స్వామీ..!

- తిరుమల లడ్డూ అంశంలో తప్పుడు ప్రచారాలపై వైసీపీ నేతల ఆగ్రహం
- అనంతపురంలోని వైసీపీ కార్యాలయం వద్ద పాప పరిహార పూజలు




**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 31 :** పవిత్రమైన తిరుమల లడ్డు అంశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన తప్పుడు ప్రచారాలు పూర్తిగా అబద్ధమని సీబీఐ సిట్ నివేదికతో తేలిపోయిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఇలాంటి దుష్ప్రచారాలు పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. తిరుమల లడ్డూ అంశంలో కూటమి నేతలు తప్పుడు ప్రచారాలు సాగిస్తూ కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన చర్యలకు నిరసనగా శనివారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయం వద్ద శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటంతో పాప పరిహార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం కావాలనే చేసిన అసత్య ప్రచారాలను వైసీపీ నాయకులు ఖండించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు చేసిన దుష్ప్రచారాలు పూర్తిగా అబద్ధమని సిట్ నివేదికతో తేలిందని, ఇకనైనా ఇలాంటి ప్రచారాలకు స్వస్తి పలకాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడినే, దేవాలయాన్ని కూడా వదలకుండా చేసిన దుష్ప్రచారాలు తగవన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టమైన తర్వాత కూడా నిజాన్ని అంగీకరించకుండా మళ్లీ ఫ్లెక్సీలు పెడుతూ దుష్ప్రచారాలు చేయడం సరికాదని విమర్శించారు. కూటమి నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. పాప పరిహార పూజా కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చంద్రన్న పాలనలో ఇంటి వద్దకే పింఛన్

- పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ
- అభివృద్ధి, సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమన్న ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 31:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఏ నాయకుడు చేయలేని పనిఒకటవ తేది రాకముందే ఇంటి వద్దకే పింఛన్ డబ్బు వస్తోందంటే.. పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం ఆమె పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో స్వయంగా పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురం, కనగానపల్లి మండలం బద్దలాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్తూ ఆమె పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పింఛన్ దారులతో మాట్లాడి ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతి ఒక్కరి నుంచి దీనిపై హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ రీ సర్వేలో తలెత్తిన సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. అక్కడే ఉన్న తహసీల్దార్ తో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించారు. అలాగే గ్రామంలో 30 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. గ్రామంలోని పెద్దమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం సమ ప్రాధాన్యతగా చూస్తోందన్నారు. సాధారణంగా ఒకటవ తేది ఆదివారం వస్తే.. 2వ తేది పింఛన్లు ఇవ్వచ్చని.. కానీ పేదలు ఒక్క రోజు కూడా పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంకూడదని 31వ తేదీనే పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ దారుల విషయంలో చూపుతున్న శ్రద్ధ ఇది అన్నారు. పింఛన్ల పెంపుతో పాటు సూపర్ సిక్స్ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ.. 18నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

**తెదేపా నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ**

ఈ కార్యక్రమం తర్వాత గ్రామంలో తెదేపా కార్యకర్త చాకలి చంద్రశేఖర్ గత మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అధైర్యపడవద్దని.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన చాకలి కేశవ కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి కూడా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చెన్నేకొత్తపల్లి మండలంలో కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించారు. మేడాపురం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పసల అద్దాల కొండన్న ధర్మవరం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత గ్రామానికి వెళ్లి కొండన్నభౌతిక ఖాయానికి తెలుగుదేశం పార్టీ జెండాతో, పూల మాలలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలోని బావుల దగ్గర నివసిస్తున్న పసల కొండన్న గారు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు గత నెలలో అనారోగ్యంతో మరణించిన నీరుగంటి తిరుపాలప్ప గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నామాల గ్రామానికి చెందిన పాళ్యం రామమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి రూ. 90 లక్షల విలువైన వైద్య పరికరాల విరాళం

**అంకుశం న్యూస్ తిరుపతి జనవరి 31:** శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి ముంబైకు చెందిన అల్కెమ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి మధురిమ సింగ్ రూ. 90 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందించారు. శనివారం ఉదయం ఈ పరికరాలను టిటిడి జేఈవో (ఆరోగ్యం & విద్య) డా. ఎ. శరత్ కు అందజేశారు. దాత అందించిన పరికరాలు హై ఎండ్ వెంటిలేటర్లు 4పేషెంట్ మానిటర్లు 4హ్యూమిడిఫయర్లు 4హెచ్ఎఫ్ఎన్‌సీ (హై ఫ్లో నాసల్ కేన్యులా పరికరాలు) ఈ సందర్భంగా జేఈవో డా. ఎ. శరత్ మాట్లాడుతూ, చిన్నపిల్లల హృదయ చికిత్సలకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న నూతన చిల్డ్రన్స్ ఆసుపత్రికి అవసరమైన పరికరాలను విరాళంగా అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అల్కెమ్ ఫౌండేషన్ మరింత అభివృద్ధి సాధించాలని, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం లభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీమతి మధురిమ సింగ్ ను శాలువాతో సత్కరించి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



## రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి

- అనంతపురంలో భారీ హెల్మెట్ బైకు ర్యాలీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ పి. జగదీష్
- పోలీసు పరేడ్ మైదానంలో హెల్మెట్ బైకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభంలి
- హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనాన్ని నడుపుతూ ర్యాలీలో సాగిన జిల్లా ఎస్పీ జగదీష్
- బుల్లితెర నటీమణులచే రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన
- హెల్మెట్లు, ఖాకీ యూనిఫాంలు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జనవరి 31** :అనంతపురం జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలో పాటించాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హెల్మెట్ ధరించి ప్రతి ఒక్కరూ వాహనాన్ని నడపాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని అందుకోసం అన్ని వర్గాల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ కోరారు

అనంతపురం జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపును పురస్కరించుకుని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఈరోజు భారీ స్థాయిలో హెల్మెట్ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిజిల్లా ఎస్పీ పి. జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక పోలీసు పరేడ్ మైదానం నుంచి హెల్మెట్ బైకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... జనవరి తొలి రోజు నుండీ ఈరోజు వరకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగానే గత 5 రోజుల నుండీ రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈసందర్భంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజల్లో మరియు విద్యార్థుల్లో అవగాహన చేశామన్నారు. రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించామన్నారు. ఎన్ ఎస్ ఎస్ , ఎన్జీవో లు, ఇతర ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుని పలు రకాల అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ జగదీష్ వివరించారు

ముఖ్యంగా...దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతుండటం మనం చూస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని, కేవలం చట్టబద్ధత కోసమే కాకుండా తమ ప్రాణ రక్షణ కోసమే ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించి వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.

పోలీసు పరేడ్ మైదానం నుంచి ప్రారంభమైన ఈ హెల్మెట్ బైకు ర్యాలీ డిపిఓ, సప్తగిరి సర్కిల్ , సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ , ఫ్లైఓవర్ , నడిమివంక, బళ్లారి బైపాస్ , కళ్యాణదుర్గం బైపాస్ , రుద్రంపేట కూడళి, రాంనగర్ , ఫ్లై ఓవర్ , తెలుగుతల్లి కూడళి, అంబేద్కర్ సర్కిల్ మీదుగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు కొనసాగింది

ఈకార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ , ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి... బుల్లితెర నటులు సింగర్ మరియు మూవీ ఆర్టిస్ట్ స్నిగ్ధా, అశ్వినీ, హరిత, రిషిత, ఆధ్య ... డిస్కవర్ అనంతపురం అనిల్ , రవికాంత్ రమణ, సి.ఐ లు వెంకటేష్ నాయక్ , షేక్ జాకీర్ , విజయ భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్ , ప్రవీణ్ కుమార్ , ఆర్ ఐ పవన్ కుమార్ , పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు మరియు ఆర్ట్స్ కళాశాల మరియు ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలల ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి విద్యార్థులు, చైతన్య, ఆర్యన్ , ట్రెల్లీ స్కూళ్ల విద్యార్థులు & సవీర ఆసుపత్రి, కీర్తి మెడికల్ స్టోర్ సిబ్బంది, షోరూంల, డ్రైవింగ్ స్కూల్స్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మన బాధ్యత ఫౌండేషన్




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 31:** మన బాధ్యత ఫౌండేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బత్తుల ప్రవీణ్ కుమార్ చేస్తున్న నిస్వార్థ సమాజ సేవకు గాను తిరుపతికి చెందిన శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ వారు శనివారం తిరుపతిలో జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డును అందించి పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బత్తుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన బాధ్యత ఫౌండేషన్ ద్వారా రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, పేదవారికి సహాయం మొదలైన సేవా అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నాము అని తెలిపారు.అందుకు గాను ఈరోజు అవార్డు రావడం సంతోషంగా ఉంది అని, నిరంతరం మంచిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాం అని, ప్రజలు అందరూ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, సోషల్ ఆర్గనైజర్స్, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏపీపీఎస్సీ చైర్మన్ సి.శశిధర్



**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 31 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో నిర్వహిస్తున్న- ఏపీపీఎస్సీ వారు వివిధ నోటిఫికేషన్లకు సంబంధించి శనివారం పరీక్షలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని ఏపీపీఎస్సీ చైర్మన్ సి.శశిధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ ప్రక్రియను పర్యవేక్షించి, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను ఏపీపీఎస్సీ చైర్మన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.లిఏపీపీఎస్సీ పరీక్ష అనంతరం జవాబు పత్రాలను కలెక్టరేట్ నుంచి విజయవాడ ఏపీపీఎస్సీ కార్యాలయానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సిబ్బంది నవీన్, షఫీ పాల్గొన్నారు.

# అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో బిసి లకు 44% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.

**– రాష్ట్ర, కేంద్ర బడ్జెట్ లలో జనాభా నిష్పత్తి ప్రకారం నిధులను కేటాయించాలి.**

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 31 :**రాబోవు ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంటు సీట్లలో బలహీనవర్గాలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర కేంద్ర బడ్జెట్లలో జనాభా నిష్పత్తి ప్రకారం బలహీనవర్గాలకు నిధులు కేటాయించాలని లేనిపక్షంలో పోరాటం తప్పదని పార్టీలను నిలదీస్తామని రాజీలేని పోరాటం కొనసాగిస్తామని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు హెచ్చరించారు శనివారం అనంతపురంలో డాక్టర్ నాగరాజు అంకుశం తో మాట్లాడుతూ... కేవలం అసెంబ్లీ తీర్మానం కు మాత్రమే పరిమితం కాకుండా పార్లమెంట్ లో దీజ లకు 44% రిజర్వేషన్ అమలు కు బిల్లు కోసం ముఖ్యమంత్రి గారు కృషి చేయాలని, డా. పోతుల నాగరాజు డిమాండ్ . దీజ లకు చట్ట సభ లలో రిజర్వేషన్ కల్పించాలని




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసి ఆ తీర్మానం ప్రతులను పార్లమెంట్ లో చర్చ కు పెట్ట వలసిన పార్టీ లు దీజ లను నమ్మించి మోసం చేయడం కాదా? అని పోతుల నాగరాజు నిలదీశారు

ఇప్పటికే రెండు పార్టీలు టిడిపి వైస్సార్సీపీ లు ఆ పార్టీలు అధికారం లో ఉన్నప్పుడు అసెంబ్లీ లో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. కానీ వాటి అమలుకు పార్లమెంట్ లో ఎలాంటి ప్రయత్నం ఇంత వరకు చేయక పోవడానికి కారణం ఏమిటి. ఇప్పుడే దీజ లకు చట్ట సభ లలో రిజర్వేషన్ కోసం నిజాయితీగా కృషి చేయాలని కేవలం మభ్యపెట్టాలని మాత్రము చేయవద్దు అని రాష్ట్ర పార్టీ లాలు జాతీయ పార్టీ ల, నాయకులను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS ) వ్యవస్థాపకులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు.

కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే బిసి ల ఓట్ల కోసం గాలం వేయడానికి ఇలాంటి ప్రకటనలు ఇప్పటిదాకా ఎలాంటి ప్రయత్నం పార్లమెంట్ లో చేయక పోవడం ఎంత వరకు సమంజసం అని, అదేవిదంగా బడ్జెట్ లలో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమము కోసం నిధులను కూడా కేటాయించాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు

# జగన్ అధికారంలోకి రాలేడు

**– బీసీ సంక్షేమ శాఖ మంత్రిమంత్రి సవిత**
**– శ్రీసత్యసాయి జిల్లా వడిగేపల్లిలో పెన్షన్ల పంపిణీ**
**– రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ**

**అంకుశం ప్రతినిధిగోరంట్ల/శ్రీసత్యసాయి : జనవరి 31:** జగన్ హయాంలో అన్ని కల్తీలే జరిగాయని, చివరికి తిరుపతి ప్రసాదాన్ని కూడా అపవిత్రం చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. ఆయన్ను ప్రజలెప్పుడూ నమ్మరని, వైసీపీకి ఎప్పుడో పాడి కట్టేసి శవయాత్ర నిర్వహించారని, ఉనికి కోసం జగన్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధే సీఎం చంద్రబాబు విజన్ కు నిదర్శనమన్నారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో వడిగేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు మంత్రి సవిత పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. 119 ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో



మంత్రి సవిత మాట్లాడుతూ, నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పండుగ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 63 లక్షల మందికి రూ.2,717 కోట్ల మేర ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 2.63 లక్షల మందికి రూ.115 కోట్లు, పెనుకొండలో 40 వేల మందికి రూ.17 కోట్లు, గోరంట్ల మండలంలో 11 వేల మందికి రూ.4.29 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వడిగేపల్లి పంచాయతీలో 462 మందికి రూ.20 లక్షలు పింఛన్ల రూపంలో అందజేశామన్నారు. వడిగేపల్లి పంచాయతీలో ఇప్పటికే రూ.50 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, రూ.43 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు




చేపట్టమన్నారు. రూ.21 లక్షలతో సిరి కల్చర్, గోకులం షెడ్ల నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు. దీపం2 పథకం కింద 1,240 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 529 మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.27 లక్షలు జమ చేశామన్నారు. తల్లికి వందనం పథకం కింద పంచాయతీలోని 268 మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.47 లక్షలు జమ చేశామని తెలిపారు. త్వరలో రూ.31 లక్షలతో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తామని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 22నెలల వయసులోనే నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకెక్కిన హన్వికా రెడ్డి

**– పాపతో పాటు శ్రీరామ్ ను కలిసిన తల్లిదండ్రులు**
**– హాన్విక రెడ్డితో పాటు తల్లిదండ్రులు కూడా నేటి తరానికి ఆదర్శమన్న శ్రీరామ్**

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 31:** కేవలం 22నెలల వయసులోనే అద్భుతమైన ప్రతిభతో నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకెక్కిన హన్విక రెడ్డిని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అభినందించారు. రామగిరి మండలం కలికివాండ్లపల్లి గ్రామానికి చెందిన అఖిల, సుధీర్ రెడ్డిల కుమార్తె గొట్లూరు హన్విక రెడ్డి అద్భుత ప్రతిభతో ఇటీవల నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ నేపథ్యంలో అఖిల, సుధీర్ రెడ్డిలు తమ పాపతో పాటు పరిటాల శ్రీరామ్ ను కలిశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన వీరికి శ్రీరామ్ ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. చిన్నారి ప్రతిభ తెలుసుకుని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కేవలం 1 సంవత్సరం 10 నెలల వయస్సులోనే తల, జుట్టు, కళ్ళు,



ముక్కు, నోరు, చెవులు, మెడ, చేతులు, పొట్ట మరియు కాళు వంటి మానవ శరీర భాగాలను సరైన విధంగా గుర్తించి, తగిన చర్యలతో వ్యక్తపరుస్తోంది. ఇందుకుగాను నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాందించింది. ఈ సర్టిఫికెట్ కూడా ఇటీవల ప్రదానం చేస్తూ సత్కారం అందుకున్నారు. 7 నెలల వయస్సులోనే 300 ఫ్లాష్ కార్డులను గుర్తించడం ద్వారా నోబుల్ వరల్డ్ రికార్డును సాధించి... అతి చిన్న వయస్సులోనే విశేషమైన మేధస్సు వికాసాన్ని ప్రతిబింబించిన చిన్నారిగా రికార్డుల్లోకి ఎక్కారు. ఆ చిన్నారి పదునైన జ్ఞాపకశక్తి,



పరిశీలన నైపుణ్యాలు చూసి ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందేనని శ్రీరామ్ అన్నారు. ఈ తరం పిల్లలు ఏడాది నుంచి సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కుపోతున్నారని.. దీని వలన వారి మెదడు ఎదుగదలకు ఇబ్బందిగా మారుతోందన్నారు. శారీరక, మానసిక సమస్యలుకూడా వస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో అఖిల, సుధీర్ రెడ్డిలు తమ కూతుర్ని ఈ విధంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఆ చిన్నారి తో పాటు తల్లిదండ్రులు కూడా నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆ చిన్నారి భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీరామ్ ఆకాంక్షించారు...

# చరిత్ర సృష్టించిన ఎస్ ఆర్ ఐ టి విద్యార్థులు


**– ఎస్ఆర్ఐటి విద్యార్థులకు టీసీఎస్‌లో 103 ఉద్యోగాలు**
**– క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఘన విజయం**
**– ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి**

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 31:** అనంతపురం జిల్లాలోని ఎస్ ఆర్ ఐ టి విద్యార్థులు చరిత్ర సృష్టించారు శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్.ఆర్.ఐ.టి) మరోసారి తన ప్రతిభను నిరూపించింది. తాజాగా నిర్వహించిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మొత్తం 103 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా గర్వకారణం. మా విద్యార్థులు




టీసీఎస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది" ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు ఈ ఎంపికల్లో 24 మంది విద్యార్థులు టీసీఎస్ డిజిటల్ విభాగంలో ఎంపికై రూ.7.09 లక్షల వార్షిక వేతనం పొందనున్నారని తెలిపారు. అలాగే 79 మంది విద్యార్థులు టీసీఎస్ నింజా విభాగంలో ఎంపికై రూ.3.45 లక్షల వార్షిక వేతనం సాధించారని ఆలూరు సాంబశివారెడ్డి వివరించారు.గత పది సంవత్సరాలుగా కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి సంవత్సరం ప్రముఖ సంస్థల్లో విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆలూరి



సాంబశివారెడ్డితెలిపారు. ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చేరితే విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కలిగించేలా కళాశాల ముందుకు సాగుతోందని ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, ప్లేస్‌మెంట్స్ అధికారులకు కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఔషధ మొక్కల సాగుతో లాభాలు :

**– రైతులతో సీఈవో చంద్రశేఖర్ ముఖాముఖి**

**– అంకుశం న్యూస్ కడప, జనవరి 31 :** ఔషధ మొక్కల పెంపకం లాభదాయకమైన వ్యవసాయమని ఏపీ ఔషధ మొక్కలు, సుగంధద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) ఆవుల చంద్రశేఖర్ అన్నారు. ఇది తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని



ఇస్తుందన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కడప జిల్లా జమ్మలమడుగు ప్రాంతంలో పలువురు రైతులతో సీఈవో ముఖాముఖి నిర్వహించారు. జమ్మలమడుగు లోని రిపబ్లిక్ క్లబ్ లో జమ్మలమడుగు శాసనసభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి సూచనల మేరకు, ఔషధ మొక్కల గురించి సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ నాగేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున, రామాంజినేయుల రెడ్డి, శివ నారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి జయసింహా రెడ్డి, సహకార సంఘం ఛైర్మెన్ పురుషోత్తం రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఎడి ఏ కె.రామ మోహన్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు ఒంటేరు శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గములోని 250 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడారు. ముఖ్యంగా తులసి, అలోవెరా (కలబంద), అశ్వగంధ వంటి మూలికలు సాగుకు అనుకూలమన్నారు. నీరు నిలవని నేలలు, సేంద్రియ ఎరువులు, క్రమబద్ధమైన నీటిపారుదల, మార్కెటింగ్ పరిజ్ఞానం ద్వారా ఈ సాగులో అద్భుతమైన ఫలితాలను పొందవచ్చన్నారు. ముఖ్యమైన ఔషధ మొక్కల పెంపకం సాగు విధానాన్ని ఆయన వివరించారు. నీరు నిలవని నేలలు ఔషధ మొక్కల సాగుకు ఎంతో అనుకూలమన్నారు. నాటే విధానంలో 15-18 సెం.మీ వెడల్పు, 19.5-20 సెం.మీ ఎత్తు ఉన్న బ్యాగులలో నర్సరీ కంపోస్ట్, ఎరువును 3:1 నిష్పత్తిలో నింపాలన్నారు. వరుసల మధ్య 45-60 సెం.మీ దూరం పాటించాలని సూచించారు. తులసి, అశ్వగంధ, అలోవెరా, వేప, నేలవాము, రణపాల, అమృతవల్లి (తిప్పతీగ), వస, కిత్తనార వంటివి వున్నాయన్నారు. నీటి సౌకర్యం ఉంటే ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ముఖ్యంగా ఆకుకూరల తరహాలో నీరు అందించాలన్నారు. నేరుగా విత్తనాలు చల్లడం లేదా కొమ్మల ద్వారా మొక్కలను పెంచవచ్చన్నారు. పోషణకు సేంద్రియ పద్ధతులు, కంపోస్ట్ ఎరువులు నేల సారాన్ని, మొక్క ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. అశ్వగంధ, పసుపు, అల్లం, కలబంద వంటి వాటికి మంచి మార్కెట్ వుందన్నారు. ఔషధ మొక్కల సాగుతో అనేక లాభాలున్నాయన్నారు. స్వల్ప పెట్టుబడితో, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. చాలా మొక్కలు తక్కువ నీటితో, కరువు పరిస్థితులను తట్టుకుని పెరుగుతాయని వివరించారు. ఈ మొక్కలను ఆయుర్వేద, యూనానీ, అల్లోపతి మందుల తయారీలో ఉపయోగిస్తారన్నారు. ప్రభుత్వాల నుంచి జాతీయ, రాష్ట్ర మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ ద్వారా సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందుతుందన్నారు. ప్రత్యేక శిక్షణ కూడా పొందవచ్చన్నారు. ఔషదమొక్కలు పెంచేటప్పుడు నాణ్యమైన విత్తనాలు, ఆరోగ్యకరమైన మొక్కలను ఎంచుకోవాలన్నారు. మొక్కల సాగు, కోత సమయాల్లో అవగాహన ఉండాలన్నారు. సేంద్రియ పద్ధతులను పాటించడం వల్ల నేల సారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనంతలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

**– : జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్**

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 31 :** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గ పరిధిలోనిఅనంతపురం అర్బన్ పరిధిలోని లెనిన్ నగర్ (టివి టవర్ వద్ద)లో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్





సి.విష్ణు చరణ్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, డబ్బులు ఏమైనా ఇచ్చారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. ఒకటవతేదీనే పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.లిఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇందులో పద్మావతి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ముత్యాలమ్మ అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ఎం.అంజనప్పకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, కదిరి దాసు అనే లబ్ధిదారునికి డిఎంహెచ్ఓ పెన్షన్ 15 వేల రూపాయలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ వెంకటనాయుడు, జిఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శ్రీధర్ రావు, పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానిది పేదల సంక్షేమ ప్రభుత్వం

**– పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి. పల్లె రఘునాథ్ రెడ్డి మాజీమంత్రి**

**అంకుశం ప్రతినిధికొత్త చెరువు జనవరి:31:** కూటమి ప్రభుత్వానిది పేదల సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు . కొత్త చెరువు మండలం మైలసముద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన పింఛన్లు పంపిణీ



కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిలారీ శ్రీనాథ్ ,టీడీపీ జిల్లా రైతు సంఘం నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు హాజరై పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల 1న గ్రామాల్లో పేదలకు పింఛన్లు పండుగ వాతావరణం వస్తోందని పేర్కొన్నారు. సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న



ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధికి ,ఏపీ ప్రగతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని,సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.